ప్రజాశక్తి
మంగళవారం 15 నవంబర్ 2022





జెండా ఊపి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ సజీవ్‌కుమార్

'స్మార్ట్' భారం..!

- విద్యుత్‌కు ప్రీ పెయిడ్ మీటర్లు
- కేంద్రం ఆదేశాలతో రాష్ట్రంలో అమలు
- రీఛార్జ్ నాంటేనే కరెంట్



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 'స్మార్ట్' షాక్ ఇచ్చేందుకు సమాయాత్తమవుతోంది. ఆర్‌డిఎస్‌ఎస్ పథకం కింద డిస్కంల పరిధిలో 2025 నాటికి దశలవారీగా ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు దిశగా అడుగులు వేసేందుకు సిద్ధపడుతోన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రీ పెయిడ్ విధానం త్వరలో అమలులోకి రానుంది. కరెంటుకు ముందుగా రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే కరెంట్ సరఫరా అవుతుంది. లేకుంటే కరెంట్ కట్. ఇందుకోసం ఇక ప్రతీ వినియోగదారుడు తప్పనిసరిగా ప్రీ పెయిడ్ మీటర్లు పెట్టుకోవాల్సి ఉంటుంది. రీఛార్జ్ నాంటేనే ఇంటికి కరెంట్ సరఫరా కానుంది...

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ సిస్టమ్ (ఆర్‌ఎఎస్‌ఎస్) ఈ ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకొచ్చింది. దీన్ని అమలు చేయాలని డిస్కంల వారీగా విద్యుత్ శాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యుత్ శాఖలో కరెంటు సరఫరాలో నాణ్యత, నష్టాలు లేకుండా చూడటం, ఎంత సరఫరా అవుతుందనేది తెలుసుకోవచ్చు అని చెబుతుంది. ముఖ్యంగా వినియోగదారుల నుంచి నగదు రూపేణా రాబట్టేందుకు కేంద్రం కొత్తగా ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ విధానం కింద అన్ని విద్యుత్ లైన్లలో ముందుగా నష్టాలు లేకుండా చూస్తారు. ప్రతి లైన్కూ మీటర్లు బిగిస్తారు. ఒక ట్రాన్స్ఫార్మర్ వద్ద నుంచి వెళ్లే అవుట్పుట్లో మీటర్లు బిగించి దాని నుంచి ఎంత విద్యుత్ ఖర్చు అవుతోంది, దానికి తగ్గట్లుగా బిల్లు రావాలి. ఒక వేళ తక్కువగా వస్తే అందులో నష్టం ఎక్కడ జరుగుతుందో వెంటనే గుర్తిస్తారు. అంతేగాక విద్యుత్ సబ్ స్టేషన్లోనూ మీటరు బిగిస్తారు. ఎన్ని యూనిట్లు ఖర్చు అయితే.. దానికి తగినట్లుగా బిల్లు రావాలి. సరఫరా అయ్యే విద్యుత్కు సరిపడా బిల్లు (రెవెన్యూ) రాకుంటే రాబోయే రోజుల్లో అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. త్వరలో రాబోయే ప్రీపెయిడ్ విధానం వల్ల ప్రతి నెలా రీడింగ్ తీయడం, ఇంటింటికి వెళ్లి బిల్లులు ఇవ్వడం వంటివి ఇక ముందు ఉండవు. మొబైల్కు సందేశాలు వస్తాయి. వాటి ద్వారానే ముందుగా బిల్లు చెల్లించాలి. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సౌకర్యం లేనివారి కోసం బిల్లులు స్వీకరించే కార్యాలయాలు యథావిధిగా కొనసాగుతాయి. అక్కడ బిల్లులు చెల్లించి రీఛార్జి చేసుకోవచ్చు. కొత్త మార్గదర్శకాలను పగడ్బందీగా అమలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు వ్యవసాయ మోటార్లకు సైతం మీటర్లు బిగిస్తారు. ప్రతీ ఇల్లు, సంస్థ, పరిశ్రమ, ప్రభుత్వ కార్యాలయాలు, నీటి సరఫరా ఇలా ఏదైనా ప్రీపెయిడ్‌లోనే కొనసాగుతుంది. నూతన విధాన అమలుకు సన్నాహాలు మొదలయ్యాయి. ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుకు రాష్ట్రాల అనుమతి అవసరం లేదు. ఈ మేరకు ఇఆర్సిలు ఉత్తర్వులు జారీ చేస్తాయి. డిస్కంలు వెంటనే అమలు చేయాల్సి ఉంటుంది. గడవులోగా ప్రీ పెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయకుంటే కేంద్రం డిస్కంలకు గ్రాంట్లను నిలిపివేస్తుంది. స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు సెల్ఫోన్లు, డిటిహెచ్లగా ఆన్లైన్ రీఛార్జి చేసుకునేలా రూపొందించారు. ఇందుకోసం కార్డు ఉంటుంది. దానిని మీటర్లో పెడితే అప్పటి వరకు ఎంత విద్యుత్ వాడారు? ఎంత బ్యాలెన్స్ ఉంది? అనే వివరాలను మీటర్లో ఉండే మానిటర్పై చూపిస్తుంది. కార్డుపై రీఛార్జి చేసిన డబ్బు అయిపోగానే విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలకు రెక్కలు రావడంతో సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ భారం గోరుచుట్టుపై రోకలిపోటులా మారనుంది.

ప్రత్యేక కౌంటర్లు, రీఛార్జి కూపన్లు

డబ్బులు చెల్లించడమే కాకుండా రీఛార్జి కూపన్లను కూడా అందుబాటులో ఉంచనున్నారు. రూ.1000 నుంచి రూ.20వేల వరకు కూపన్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందిస్తారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్లను అమర్చుతారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బకాయిలు రూ.కోట్ల బకాయిలు నిలిచిపోతున్న విషయం విధితమే. ప్రీ పెయిడ్ మీటర్ల ద్వారా పరిష్కారం లభిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కూపన్లను ప్రభుత్వ కార్యాలయాలు ముందుగానే కొనుగోలు చేయాలి.

గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని పొందాలి

వారోత్సవాల ప్రారంభంలో ఎంపి సంజీవ్‌కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంపి డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఎంపి డాక్టర్ ఎస్.సంజీవ కుమార్, కర్నూలు మేయర్ బివై రామయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర , కెజి. గంగాధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ , కార్యదర్శి కె.ప్రకాష్ , ఉపగ్రంథ పాలకులు పెద్దక్క , గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వజ్రాల గోవిందరెడ్డి, గ్రందాలయాధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీ ముందుగా జెండాను ఆవిష్కరించారు. జవహర్‌లాలా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఎంపి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయాల పట్ల, పుస్తకాల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం రూ.60 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినిగం చేసుకోవాలని కోరారు. సంస్థ అధ్యక్షులు మద్దూరి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సంస్థ కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ప్రాముఖ్యతను తెలిపారు.

సి బెళగల్ లో

ప్రజాశక్తి -సి బెళగల్ : బెళగల్‌లో లైబ్రరీలో గ్రంథాలయ అధికారి వెంకటరమణ సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందుకు బెళగల్ సర్పంచు పాండురంగన్న పాల్గొనగా ముందుగా బాలల దినోత్సవం పురస్కరించుకొని మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు అర్పించారు. అనంతరం లైబ్రరీ గ్రంథాలయ ఆవశ్యకతపై పాఠకులకు, పుస్తక ప్రియులకు అవగాహన కల్పించారు.

తుగ్గలిలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రంథాలయాధికారి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

వెల్దుర్తిలో గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. గ్రంథాలయాధికారిని కవితా భాయి అధ్యక్షతన గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ జరగాలి

ఐక్య కన్వీనింగ్ మేధావుల కమిటీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వామపక్ష పార్టీల సానుభూతిపరులు, మేధావుల సమావేశం సోమవారం స్థానిక ఎస్‌టియు భవనంలో నిర్వహించారు. ఎన్. మనోహర్ మాణిక్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో వామపక్ష ఉద్యమాన్ని ముందుకు తీసుకోవడానికి ఐక్య కార్యాచరణతో కమ్యూనిస్టుల పునరేకీకరణ జరగాలన్నారు. సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు పి.రామకృష్ణారెడ్డి, ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ విడిపోయిన కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఐక్యకార్యాచరణతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని వామపక్ష పార్టీలు, మేధావులతో కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేసి బలమైన కమ్యూనిస్టు ఉద్యమం నిర్మించడానికి ప్రజలందరి సహకారాలు కోరాలన్నారు. డాక్టర్ కరణం మాట్లాడుతూ చీలిపోయిన కమ్యూనిస్టులు ఉద్యమం ఐక్యమవుతూ ప్రజలు కమ్యూనిస్టుల పైన పెట్టుకున్న ఆశలు నెరవేర్చాలన్నారు. పిఒపి నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిస్టులు అందరూ ఐక్యమై బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. నాయకులు నాగన్న, భాస్కర్, డాక్టర్ రాంగోపాల్, శేషగిరి, నాగేంద్ర, న్యాయవాదులు ఓంకార్, చంద్రుడు, రవి గువేరా , తదితరులు మాట్లాడారు. నూతన ఐక్య కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్‌గా ఎన్.మనోహర్ మాణిక్యం, కో కన్వీనర్‌గా సిపిఐ రామకృష్ణారెడ్డి, రాముడు, సిపిఎం నుంచి ఎం.రాజశేఖర్, బస్తిపాడు రామకృష్ణారెడ్డి, మరో 12 మంది ఐక్య కన్వీనింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి ఆచరణలో చూపాలి : అవాజ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ముస్లింమైనార్టీల అభివృద్ధి పట్ల పాలకులు ప్రసంగాలలో, హామీలలో కాకుండా ఆచరణలో చూపాలని అవాజ్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎ.సుభాన్ అన్నారు. కర్నూలు నగర పరిధిలోని రెండవ వార్డు అవాజ్ కమిటీ సర్వసభ్య సమావేశం సూర్జిన్ భవన్‌లో సోమవారం ఖాజాపాషా అధ్యక్షతన జరిగింది. ఎస్ఎ.సుభాన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో ముస్లిం మైనార్టీలు గులాం రసూల్ ఖాన్, టిప్పుసుల్తాన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి అనేకమంది తమ ధన, ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంగాని, ఆర్‌ఎస్‌ఎస్ వారుగాని, ఏ ఒక్కరు కూడా స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు కాలేదని ఆయన వివరించారు. రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటాలకు ఆవాజ్ కమిటీ సిద్ధం కావాలని సూచించారు. ఆవాజ్ కమిటీ నగర నాయకులు మొహమ్మద్ షరీఫ్ ప్రసంగించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆవాజ్ కమిటీ రెండవ వార్డు అధ్యక్షులుగా గనిఖాన్, కార్యదర్శిగా శాలిబాషను ఎన్నుకున్నారు. మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఖాజామీయా, సాదిక్ భాషా, షేక్షావలి, అన్వర్, అల్లాహ్ బకాష్, ఎండి నబి,జఫర్ జావీద్,అయ్యాజ్,అక్బర్, ఖలీల్, నిస్సార్, వలి పాల్గొన్నారు.

కల్తీ విత్తనాల సాగుపై విచారణ : కలెక్టర్

ఉపాధి కూలీల వలసలు నివారించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కల్తీ విత్తనాలను సాగు చేసి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. రైతులకు కల్తీ పత్తి విత్తనాలు అమ్మిన షాపులపై విచారణ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గహాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రారంభం కాని ఇళ్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశ్చిమ ప్రాంతంలో ఉపాధి కూలీల వలసలను నివారించేందుకు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు గ్రామాలకు వెళ్లి వలసలు వెళుతున్న వారితో మాట్లాడి వారు ఎందుకు వెళ తున్నారో తెలుసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు కల్పించి వారికి కూలీ ఎక్కువ పడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డిని ఆదేశించారు.ప్రతి మండలంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, ఈ వారంలో పెద్ద కడుబూరు, కోసిగి మండలాల్లో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.



కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్, జెసి

డిసెంబర్ 5 వరకు ఇంటింటి సర్వే

కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి డిసెంబర్ 5 వరకు ఇంటింటి సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్లో కుష్టి వ్యాధిగ్రస్తుల ఇంటింటి సర్వే నిర్వహణపై గోడపత్రికలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు ఆవిష్కరించారు. జిల్లాలో ఉన్న 6,43,648 గహాలకు గానూ 1610 టీమ్స్ నియమించామని వారు ఇంటింటికి వెళ్లి సర్వే ,అందరినీ పరిశీలించాలన్నారు.

బెస్త కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వాలి

టిడిపి బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో రిలే దీక్ష

కర్నూలు అగ్రికల్చర్ : జగన్‌మోహన్ రెడ్డి పాలన మూడున్నరేళ్లు దాటుతున్నా బెస్త కులస్తుల సంక్షేమానికి, స్వయం ఉపాధి, ఆర్థికంగా ఇంత వరకు ఒక్క అడుగు కూడా వేయక పోవడం చాలా బాధ, అవమానకరమని టిడిపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం కర్నూలు ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ దీక్షల్లో యాటగిరి రాంప్రసాద్ మాట్లాడుతూ బెస్త కులస్తులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఒక్క అవకాశం కల్పించాలని నమ్మబలికి బెస్తల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే బిసిలను అన్ని రకాలుగా అనగదొక్కుతున్నారన్నారు. ఈ కార్పొరేషన్ వల్ల రాష్ట్రంలో ని ఏ ఒక్క కులస్తుడికైనా లబ్ధి చేకూరిందా అని వైసిపి బెస్త నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే 2వ దశ అన్ని ఉమ్మడి జిల్లాలలో విడతల వారీగా రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. టిడిపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు సుభాష్ చంద్రబోస్, వెంకట రమణయ్య, గూడూరు శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బిసిసేల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు పిజి వెంకటేష్‌లు మాట్లాడారు.

దీక్షకు పలువురు నాయకులు మద్దతు

టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు టిడిపి ఇన్‌ఛార్జి టిజి.భరత్, టిడిపి పాణ్యం ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి, పత్తికొండ టిడిపి ఇన్చార్జి కెఇ.శ్యాంబాబు ,కోడుమూరు టిడిపి ఇన్చార్జి ప్రబాకర్ ,యాదవ సాదికార కమిటి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్ ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల పార్లమేంటు మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ తదితరులు మద్దతు తెలిపారు.



మాట్లాడుతున్న టిజ.భతర్



మద్దికెర సమావేశంలో మాట్లాడుతున్న కెఇ.శ్యాంబాబు

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

పత్తికొండ ఇన్‌ఛార్జి కెయి.శ్యాంబాబు

ప్రజాశక్తి - మద్దికెర

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను మద్దికెర మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంబాబు సూచించారు. సోమవారం మద్దికెరలో డిపిఎపి కమిటీ హాలులో నిర్వహించిన సమావేశంలో శ్యాంబాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు మాట్లాడారు. శ్యాంబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఈ నెల 16న హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకొని అక్కడి నుండి రోడ్డు గుండా పత్తికొండకు చేరుకొని బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసిలు రాజన్నయాదవ్, పురుషోత్తం చౌదరి, జిల్లా పార్లమెంట్ కార్యవర్గ సభ్యుడు గూడూరు ధనంజయుడు యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రామాంజనేయులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మహిళా నాయకులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మార్షల్ ఆర్ట్స్ శిక్షణను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.శాంత

మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం తరఫున మహిళలకు ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణను ప్రారంభించారు. ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శాంత ప్రారంభించి మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. ఆత్మ రక్షణ కోసం ఆరోగ్యం పెంపొందించుకోవడానికి ప్రతి రోజు శిక్షణను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ షహనాజ్ బేగం, విభాగం సభ్యులు శిక్షకులు మాస్టర్ టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాజీ ప్రధానమంత్రి జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఘనంగా సోమవారం బాలల దినోత్సవం నిర్వహించారు. పలు విద్యాసంస్థల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రవీంద్ర విద్యాసంస్థలో: నగరంలో రవీంద్ర విద్యా సంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. రవీంద్ర విద్యానికేతన్ స్కూల్లో విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, రవీంద్ర ఐసి విభాగంలో రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జివిఎం.మోహన్ కుమార్ , రవీంద్ర బాలికల పాఠశాలలో విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ జి.మమతా మోహన్ హాజరయ్యారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఉర్దూ గురుకుల పాఠశాలలో : సంతోష్ నగర్‌లోని ఉర్దూ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా రైల్వే ప్రొటక్షన్ సిఐ సత్య నారాయణ, ఎస్ఐ కల్పనా, బాలల సంక్షేమ సమితి సభ్యులు సంజీవ రెడ్డి, కె.సుధాకర్, పాఠశాల ప్రిన్సిపల్ యు.సుధాకర్, అపార్డు సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తిరుపతి రెడ్డి, చైల్డ్ లైన్ -1098 కోఆర్డినేటర్ సుంకన్న పాల్గొన్నారు.



ఉర్దూ గురుకుల పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేస్తున్న అతిథులు

ప్రభుత్వ బాలుర పరిశీలన గహంలో : స్థానిక బి.క్యాంపు డాక్టర్స్ కాలనిలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఎస్ జుబేదా బేగం, సమితి సభ్యులు సంజీవ రెడ్డి, సుధాకర్, జిల్లా ప్రొబేషన్ అధికారి సుదర్శన్‌రెడ్డి, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు సునీత పాల్గొని నెహ్రూచిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.

నారాయణ పాఠశాలలో: స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ అల్తాఫ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎఫ్‌సిఐ రిటైర్డ్ రీజినల్ ఇంఛార్జి బాలస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కిడ్స్‌జోనల్ కోఆర్డినేటర్ అరుణ, ఎఐ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ అమీనా, రాధ పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో: సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో నెహ్రూ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి వి.సుబ్రహ్మణ్యం కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు వెంకట కృష్ణయ్య, నాగన్న పాల్గొన్నారు.



రవీంద్ర విద్యాసంస్థలో చిల్డ్రన్స్ డేలో మాట్లాడుతున్న చైర్మన్ జివిఎం.మోహన్ కుమార్

సాయి సుబ్బయ్య రవీంద్ర స్కూల్స్‌లో బాలల దినోత్సవం

స్థానిక మాధవి నగర్‌లోని రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు , రెవెన్యూ కాలనీలో రవీంద్ర టాలెంట్ స్కూల్స్‌లో బాలల దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వమించారు. పిబివి. సుబ్బయ్య మాట్లాడుతూ పండిట్ జవహార్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు, బాలల దినోత్సవ వేడుకలు జరుపుకోవడానికి ఉన్న ప్రాధాన్యత వివరించారు. అనంతరం క్రీడలు, క్విజ్, వ్యాసరచన వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపల్స్ శారద, సుభద్ర, కోఆర్డినేటర్స్ అక్తర్ బేగమ్, సౌజన్య, అడ్మిన్ బాల తిరుపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: డిసిసి అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ గొప్ప పరిపాలన దక్షుడని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సి.అశోక రత్నం, దామోదరం రాధాకృష్ణ, అమరేందర్ రెడ్డి, ఖాజా హుస్సేన్ సిటి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. ప్రమీల లు పాల్గొన్నారు.



సాయి సుబ్బయ్య రవీంద్ర స్కూల్స్‌లో బాలల దినోత్సవం

రీజినల్ పాలిటెక్నిక్ ఫెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో రాయలసీమ స్థాయిలో జరిగే ప్రభుత్వ ప్రవేట్ పాలిటెక్నిక్ కాలేజీల రీజనల్ పాలిటెక్ ఫెస్ట్-2022 కర్నూలు కెవి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం ప్రారంభమైంది. పాణ్యం ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామ భూపాల్ రెడ్డి, ఆర్‌జెడి ఎ. నిర్మల్ కుమార్, ప్రియా కాలేజ్ చైర్మన్ డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, కర్నూలు , నంద్యాల తదితర ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. మోడల్స్ తయారీలో పోటీలు ఈ ఫెస్ట్ ప్రత్యేకత. జడ్జీల కమిటీతో నిర్ణయించేందుకు మోడల్స్‌లో ఉత్తమమైన వాటికి నగదు బహుమతులు అందజేస్తారు. ముగింపు కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు పాల్గొననున్నారు. ఈ పోటీలలోని మోడల్స్‌ను తిలకించడానికి అనేక హైస్కూల్స్, పాలిటెక్నిక్ కాలేజీల నుండి విద్యార్థులు హాజరయ్యారు.



పాలిటెక్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కెవి.సుబ్బారెడ్డి



చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

స్పందనకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఎస్‌పి వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయన్నారు. స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి , పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి.ప్రసాద్ , డిఎస్‌పి నాగభూషణం పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన దిశా డిఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు దిశా పోలీస్ స్టేషన్ డిఎస్‌పిగా బి. వెంకట్రామయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేశారు.



ఎస్‌పికి పుష్పంగుచ్ఛం ఇస్తున్న డిఎస్‌పి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వి. తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బాల నాగిరెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆ గ్రామ సర్పంచ్ వీరారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జిల్లా అధ్యక్షులు వై. బాలనాగిరెడ్డి , యువ నేత వై. ప్రదీప్ రెడ్డిలకి శాలువలతో, గజ మాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును ఎమ్మెల్యే తెలుసుకున్నారు. గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు,వైసిపి మండల అధ్యక్షులు జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు

పవన్‌ది రాజకీయ స్వార్థం
- ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని రూరల్

పవన్ కల్యాణ్ రాజకీయ స్వార్థంతోనే ఆరాటం, పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటం గ్రామానికి వెళ్లి ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు. తాజాగా జగనన్న ఇళ్ల పరిశీలనకు వెళ్లిన పవన్ వద్ద ఏ ఒక్క లబ్ధిదారు అసంతృప్తి వ్యక్తం చేయకపోవడం గుర్తించాలన్నారు. అధిక వర్షాలు, ఇసుక కొరత వల్లే ఇళ్ల నిర్మాణాలు ఆగాయన్న సంగతి ఆయనతెలుసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులుగా కాకుండా సినీ నటులుగా ప్రవర్తిస్తే ప్రజలు స్వాగతించరన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ శాంత, వార్డు కౌన్సిలర్ సుధాకర్,దేవా పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - పెద్దకడబూరు



పెద్దకడబూరు, కోసిగి మండలాల పరిధిలో ఉన్న పులికనుమ ప్రాజెక్టు కాలువలో గల్లంతైన రైతు భీమయ్య మృత దేహం సోమవారం లభ్యమైంది. గత శనివారం కరెంటు మోటార్ రిపేర్‌కి వెళ్లిన కోసిగి గ్రామానికి చెందిన రైతు భీమయ్య ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయాడు. దీంతో శని, ఆదివారాలలో సంబంధిత అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకీ లభ్యం కాలేదు. దాదాపు 36 గంటల తర్వాత భీమయ్య ఎక్కడైతే పడిపోయాడో అక్కడే శవమై తేలాడు. అధికారులు మృతదేహాన్ని తీసి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు విలపించారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి,సిబ్బంది

లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి- ఆదోని రూరల్

లోన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి సూచించారు. సోమవారం ఇస్వి పోలీస్ స్టేషన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోన్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవడం వలన మన సమాచారం మొత్తం యాప్ నిర్వాహకులకు తెలిసిపోతుందన్నారు. అధిక వడ్డీలు వసూలు చేయడం, ఈఎంఐలు చెల్లించలేదని వేధింపులకు గురిచేస్తారని తెలిపారు. ఈ లోన్ యాప్స్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోన్ యాప్స్ పై కానిస్టేబుల్ గ్రామ మహిళ పోలీసుల ద్వారా అవగాహన కల్పించే ప్రధాన పురవీధులలో వాల్ పోస్టర్లను అతికించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి : కెవిపిఎస్

ఆదోని రూరల్ : పొలం సాగులో ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని కెవిపిఎస్ మండల అధ్యక్షులు మునిస్వామి అన్నారు. మండలం పరిధిలో బసరకోడు గ్రామానికి చెందిన రామాంజనేయులు సర్వే నెంబర్లు 54బి లో 2.50 సెంట్లు గల భూమి గత 30సంవత్సరాలుగా పైగా సాగులో ఉన్నామని,అయితే కొన్ని సంవత్సరాల నుండి ఈ సమస్యపై గతంలో తహశీల్దార్‌కు అర్జీ ఇచ్చిన స్పందించడం లేదని కెవిపిఎస్ మండల అధ్యక్షులు మునిస్వామి అన్నారు. దళితుల సమస్య పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని దళితులు అంటేనే చిన్న చూపు అని అన్నారు. సమస్యపై చెవిటోడు ముందు శంఖం ఊదినట్లు ఉందని అన్నారు.ఇప్పటికైనా సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి సాగులో ఉన్న వారికి పట్టా ఇచ్చి భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం సబ్ కలెక్టర్ అభిషేక్‌కు వినతిపత్రం అందజేశామన్నారు.

స్పందన వినుతులను నిర్లక్ష్యం చేయరాదు : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డివిజన్‌లోని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్పందన అర్జీల పరిష్కారంపై అధికారులు అలసత్వం వహించరాదని సూచించారు. డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిఎల్‌డిఓ రామలింగేశ్వర రెడ్డి, పరిపాలన అధికారి గోవింద్ సింగ్, అగ్రికల్చర్ ఏడిఏ గిరీష్, ఎస్‌డబ్ల్యూఓ సుధాకర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యావతి, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, సీనియర్ సహాయకులు రామయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి : టిడిపి

ప్రజాశక్తి - నందవరం

ఈ నెల 17వ తేదీన ఎమ్మిగనూరులో జరుగు జాతీయ టిడిపి అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని నందవరం మండలంలోని టిడిపి మండల నాయకులు కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 17వ తేదీన ఎమ్మిగనూరు మండలంలోని కోటకల దగ్గర స్వాగతం పలికి, బైక్ ర్యాలీగా వచ్చి ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకుంటారని, ఎమ్మిగనూరు పట్టణంలో రోడ్ షో నిర్వహిస్తూ సాయంత్రానికి తేరుబజార్ కు చేరుకుంటారన్నారు. తెరు బజార్ లో జరుగు బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాధవ రావ్ దేశాయ్, మండల కన్వీనర్ చిన్న రాముడు, మండల ఉపాధ్యక్షులు ఖాసీం వలి, మాజీ వైస్ ఎంపిపి రఘుమూర్తి స్వామి, మండల బిసి సెల్ అధ్యక్షులు గోపాల్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

జగనన్న కాలనీలను పూర్తి చేయండి : జనసేన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

అసంపూర్తిగా మిగిలి జగనన్న కాలనీలోని ఇళ్లను పూర్తి చేయాలని జనసేన పార్టీ నాయకులు బిసి నాగరాజు డిమాండ్ చేశారు. 'జగనన్న ఇళ్లు పేదలందరికి కన్నీళ్లు - జగనన్న మోసం' సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నాయకులు బిసి నాగరాజు సోమవారం కె. తిమ్మాపురం, కలగొట్ల తదితర పలు గ్రామాల్లోని జగనన్న కాలనీలో అసంపూర్తి నిర్మాణంతో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను సందర్శించారు. ప్రభుత్వం త్వరితగతిన ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

క్వింటా పత్తి ధర రూ.9,629

ప్రజాశక్తి - ఆదోని రూరల్

వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం పత్తి ధర క్వింటా రూ.9,629 పలికింది. పత్తి ధర రూ.260 పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా పత్తి కనిష్ట ధర రూ.6,202, మధ్య ధర రూ.8, 639,గరిష్ట ధర రూ.9,629 వరకు పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. సోమవారం మార్కెట్‌కు 1560 (6668 క్వింటాళ్లు) లాట్స్ పత్తి వచ్చినట్లు తెలిపారు. వేరుశనగ క్వింటా గరిష్ట ధర రూ.6,779 పలికింది.ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా వేరుశనగ కనిష్ట ధర రూ.3, 512, మధ్య ధర రూ. 5369,గరిష్ట ధర రూ. 6, 779 పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

అంగన్వాడి కేంద్రం-1 ను ప్రారంభించిన జగన్ మోహన్ రెడ్డి


అంగన్వాడి కేంద్రంను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రం-1 ను వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశన్న, సర్పంచ్ పెద్ద మారెప్ప, సిడిపిఓ సఫరునిస, అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి భాయ్, అంగన్వాడీ టీచర్స్ గ్రేసమ్మ, శైలజ, వెంకటేశ్వరమ్మ, శ్రీదేవి, ఖాజాబీ, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు : సర్పంచి

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామంలోని ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చిన్న సమస్య వచ్చినా వెంటనే మరమ్మతులు చేపట్టి మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకుంటున్నానని కుందన గుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం తెలిపారు. సోమవారం గ్రామంలో సమస్యలు వచ్చిన బోర్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి మంచినీటి సరఫరా అయ్యే విధంగా చేశారు. గ్రామంలో ప్రధాని రహదారులలో పంచాయతీ నిధుల తో ద్ జెసిబి ద్వారా ట్రాక్టర్లతో మట్టి గ్రావెల్ . వేయించి చదును చేసే కార్యక్రమం చేపట్టమన్నారు. వీధి పరిసరాలను, బల్బులను ఎప్పటికప్పుడు చేయిస్తున్నామన్నారు.


మాట్లాడుతున్న వ్యకాస నాయకులు

ఉపాధి పనులు కల్పించి వలసలు ఆపాలి : వ్యకాస

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఉపాధి కూలీలకు 365 రోజులు కల్పించి వలసలను ఆపాలి అని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం పెద్దకడబూరులో జరిగిన మహాసభను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే లింగన్న, డివిజన్ కార్యదర్శి ఈడిగ తిక్కన్న మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలన వ్యవసాయ కూలీలకు న్యాయం జరగడం లేదు అన్నారు. ఉపాధి కూలీలకు వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక కూలీలకు జగనన్న కాలనీలో స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభలో రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు వడ్ల పరమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కే హనుమంతు, ఉప్పర ఈరన్న, వ్యవసాయ కార్మికులు సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం వ్యకాస నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా కల్లుకుంట శ్రీనివాసులు, మండల అధ్యక్షుడుగా చిన్నతుంబలం హనుమంతు, ఉపాధ్యక్షుడుగా బసన్న, సహాయ కార్యదర్శిగా గుడి బాబు, కమిటీ సభ్యులుగా జింక్ రంగన్న, తిక్కన్న, దొడ్డి మేకల మురళి ఎన్నికయ్యారు.

ఘనంగా బాలల దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలాలో చిన్నారులకు పోటీలను నిర్వహించారు. చిన్నారుల ఆటలు ఆకట్టుకున్నాయి..


చిప్పగిరిలో..


హొళగుంద మండలంలో..


పెద్దకడుబూరులో..


ఆస్పరి లో..


పెద్దకడుబూరులో..


రెయిన్‌బో స్కూల్లో..

పాఠశాల దగ్గర స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆస్పరి

మండల కేంద్రమైన ఆస్పరి జడ్పీహెచ్ స్కూల్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థుల కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని, పత్తికొండ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఆదోని,పత్తికొండ రోడ్డు పక్కనే పాఠశాల ఉండడంతో విద్యార్థులు రోడ్డు దాటి రావాలంటే ఇబ్బంది పడుతున్నారన్నారు. వేయని పక్షంలో విద్యార్థులను సమీకరించి ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహీంద్రా,అశోక్, వీరేష్, రఘు, రాము, రంగస్వామి, రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపి అర్చక సమాఖ్య సభ్యులుగా సూర్యనారాయణాచార్యులు

ప్రజాశక్తి మంత్రాలయం

రాష్ట్రఅర్చక సమాఖ్య సభ్యులుగా స్థానిక పాత్రికేయులు సూర్యనారాయణాచార్యులు నియామకం జరిగినట్లు సూర్య నారాయణాచార్యులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులకు దేవాదాయ శాఖ నుంచి విడుదల అయిన జీఓ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్యకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమీటీలను నిర్వహించారని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, దేవధాయ శాఖ కమీషనర్ హరిజవహార్ లాల్ లు ,ఈ మేరకు అధికార ప్రకటన విడుదల చేశారని చెప్పారు.

జాగ్రత్తలతోనే డయాబెటిస్‌ను అరికట్టవచ్చు
- ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష శిబిరం

ప్రజాశక్తి - ఆదోని

డయాబెటిస్ చాప కింద నీరుల మానవ సమాజంలో వ్యాపిస్తోందని, అయితే జాగ్రత్తలు పాటిస్తే అడ్డుకట్ట వేయవచ్చని ఆర్బిట్ డయాగ్నొస్టిక్ సెంటర్ వైద్యులు వినయ్, మధుసూదన్ తెలిపారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణంలో ప్రపంచ డయాబెటిస్ డే సందర్భంగా ఉచిత రక్త పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆహార అలవాట్లు వల్ల డయాబెటిస్ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. తగు మందులు వాడితే డయాబెటిస్‌ను అరికట్టవచ్చని వివరించారు. శిబిరంలో 101 మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి సూచన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్బిట్ ల్యాబ్ మేనేజర్ సుధాకర్, టెక్నీషియన్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డయాబెటిస్‌ను అరికడదాం: డయాబెటిస్ వ్యాధి రోజురోజుకు ఎక్కువ అవుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు తెలిపారు. ఐఎంఏ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో రక్త పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు గోపీనాథ్ మాట్లాడారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా రావు, డాక్టర్ హరీష్ లయన్స్ క్లబ్ సభ్యులు ధర్మారెడ్డి, ప్రసాదరావు, గోవిందరావు ,వెంకటేష్ బాబు, మల్లికార్జున గౌడ్ ఉన్నారు.



డయాబెటిక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని గర్ల్స్ బీసీ హాస్టల్‌లో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు స్పందనలో సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడారు. విద్యార్థులకు కనీసం మెనూ కూడా పాటించడం లేదు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దాంట్లో అధికారులు, వార్డెన్ నిర్లక్ష్యం వ్యవహస్తున్నారన్నారు.

విద్యార్థిని లను మానసికంగా ఒత్తిడి చేయడం చాలా దారుణమైనదని ఉన్నత స్థాయి అధికారులు స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్ వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, గౌస్, నాగరాజు, వీరేష్, అమ్రేష్, మల్లి ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించే వరకు పోరాడుదాం : ఏపిడబ్ల్యూజే

ప్రజాశక్తి - ఆస్పరి

జర్నలిస్టు సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాడుదాం అని ఏపిడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్,చంద్ర మోహన్,జిల్లా సహాయ కార్యదర్శి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపిడబ్ల్యూజే మండల నూతన కమిటీని జిల్లా కార్యవర్గ సభ్యులు నాగన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల జర్నలిస్టులు హక్కుల కోసం సమిష్టిగా పోరాడలన్నారు. ఏపీడబ్ల్యూజే గౌరవ అధ్యక్షులుగా తిమ్మన్న, అధ్యక్షులుగా శ్రీనివాసులు,కార్యదర్శిగా మురళి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, శివకేసవ,కోశాధికారిగా వెంకటేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగన్న, గౌరవ సలహాదారుడు రూపమోహం,సహాయ కార్యదర్శులుగా లక్ష్మణ, రూబీమ్ తోపాటు మరికొందరిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నికలో ముఖ్య అతిథులుగా జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, వైసీపీ మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు పాల్గొని నూతనంగా ఎన్నుకున్న మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ఆర్థిక సహాయం

మండల జర్నలిస్టుల సంక్షేమ అభివద్ధికి మాజీ వైసీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు 5,000, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర 5,000, సొసైటీ చైర్మన్ గోవర్ధన 5,000, వైసీపీ మండల కన్వీనర్ 5,000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం జర్నలిస్టులు వారికి కతజ్ఞతలు తెలియజేశారు.

ఇళ్ల స్థలాలపై పవన్ మొసలి కన్నీరు : ఎంపిపి


మాట్లాడుతున్న మాజీ ఎంపిపి బస్సప్ప

ప్రజాశక్తి- హాలహర్వి

ఇళ్ల స్థలాలపై పవన్ కళ్యాణ్ మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ ఎంపిపి బస్సప్ప,మండల కన్వీనర్ భీమప్ప చౌదరి అన్నారు. సోమావారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మూడెలలోపే లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇచ్చి,కట్టుకుంటున్న సమయంలో పవన్ కళ్యాణ్ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవాచేశారు. చంద్రబాబు ఎంతమందికి స్థలాలు, ఇల్లు కట్టించారని, అప్పుడు ప్రశ్నించని గొంతు ఇప్పుడు ఎందుకు ప్రశ్నిస్తుందని అన్నారు. సమావేశంలో సిద్ధాపురం సర్పంచ్ మారెప్ప,రాజశేఖర్,కురువ రాజశేఖర్ పాల్గొన్నారు.

పవన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

చిప్పగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టి ఇస్తుంటే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని చిప్పగిరి వైసీపీ మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ అన్నారు. సోమవారం గుమ్మనూరులో వారి స్వగృహంలో ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ చంద్రబాబు దర్శకత్వంలో నడుస్తున్నారని విమర్శించారు. కార్యకర్తలను రెచ్చగొట్టి అల్లర్లను సృష్టించడానికి పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టిస్తుంటే ఎందుకు పవన్‌కు బాధ అని అన్నారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ






కెవిపిఎస్ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

'స్మార్ట్' భారం..!

- విద్యుత్‌కు ప్రీ పెయిడ్ మీటర్లు
- కేంద్రం ఆదేశాలతో రాష్ట్రంలో అమలు
- రీఛార్జ్ చేస్తేనే కరెంట్



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 'స్మార్ట్' షాక్ ఇచ్చేందుకు సమాయాత్తమవుతోంది. ఆర్‌డిఎస్ఎస్ పథకం కింద డిస్కంల పరిధిలో 2025 నాటికి దశలవారీగా ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు దిశగా అడుగులు వేసేందుకు సిద్ధపడుతోన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రీ పెయిడ్ విధానం త్వరలో అమలులోకి రానుంది. కరెంటుకు ముందుగా రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే కరెంట్ సరఫరా అవుతుంది. లేకుంటే కరెంట్ కట్. ఇందుకోసం ఇక ప్రతీ వినియోగదారుడు తప్పనిసరిగా ప్రీ పెయిడ్ మీటర్లు పెట్టుకోవాల్సి ఉంటుంది. రీఛార్జ్ చేస్తేనే ఇంటికి కరెంట్ సరఫరా కానుంది...

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ సిస్టమ్ (ఆర్ఎఎస్ఎస్) ఈ ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకొచ్చింది. దీన్ని అమలు చేయాలని డిస్కంల వారీగా విద్యుత్ శాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యుత్ శాఖలో కరెంటు సరఫరాలో నాణ్యత, నష్టాలు లేకుండా చూడటం, ఎంత సరఫరా అవుతుందనేది తెలుసుకోవచ్చు అని చెబుతుంది. ముఖ్యంగా వినియోగదారుల నుంచి నగదు రూపేణా రాబట్టేందుకు కేంద్రం కొత్తగా ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ విధానం కింద అన్ని విద్యుత్ లైన్లలో ముందుగా నష్టాలు లేకుండా చూస్తారు. ప్రతి లైన్కూ మీటర్లు బిగిస్తారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నుంచి వెళ్లే అవుట్పుట్లో మీటర్లు బిగించి దాని నుంచి ఎంత విద్యుత్ ఖర్చు అవుతోంది, దానికి తగ్గట్లుగా బిల్లు రావాలి. ఒక వేళ తక్కువగా వస్తే అందులో నష్టం ఎక్కడ జరుగుతుందో వెంటనే గుర్తిస్తారు. అంతేగాక విద్యుత్ సబ్ స్టేషన్లోనూ మీటరు బిగిస్తారు. ఎన్ని యూనిట్లు ఖర్చు అయితే.. దానికి తగినట్లుగా బిల్లు రావాలి. సరఫరా అయ్యే విద్యుత్కు సరిపడా బిల్లు (రెవెన్యూ) రాకుంటే రాబోయే రోజుల్లో అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. త్వరలో రాబోయే ప్రీపెయిడ్ విధానం వల్ల ప్రతి నెలా రీడింగ్ తీయడం, ఇంటింటికి వెళ్లి బిల్లులు ఇవ్వడం వంటివి ఇక ముందు ఉండవు. మొబైల్కు సందేశాలు వస్తాయి. వాటి ద్వారానే ముందుగా బిల్లు చెల్లించాలి. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సౌకర్యం లేనివారి కోసం బిల్లులు స్వీకరించే కార్యాలయాలు యథావిధిగా కొనసాగుతాయి. అక్కడ బిల్లులు చెల్లించి రీఛార్జి చేసుకోవచ్చు. కొత్త మార్గదర్శకాలను పగడ్బందీగా అమలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు వ్యవసాయ మోటార్లకు సైతం మీటర్లు బిగిస్తారు. ప్రతీ ఇల్లు, సంస్థ, పరిశ్రమ, ప్రభుత్వ కార్యాలయాలు, నీటి సరఫరా ఇలా ఏదైనా ప్రీపెయిడ్‌లోనే కొనసాగుతుంది. నూతన విధాన అమలుకు సన్నాహాలు మొదలయ్యాయి. ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుకు రాష్ట్రాల అనుమతి అవసరం లేదు. ఈ మేరకు ఇఆర్సిలు ఉత్తర్వులు జారీ చేస్తాయి. డిస్కంలు వెంటనే అమలు చేయాల్సి ఉంటుంది. గడవులోగా ప్రీ పెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయకుంటే కేంద్రం డిస్కంలకు గ్రాంట్లను నిలిపివేస్తుంది. స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు సెల్ఫోన్లు, డిటిహెచ్లగా ఆన్లైన్ రీఛార్జి చేసుకునేలా రూపొందించారు. ఇందుకోసం కార్డు ఉంటుంది. దానిని మీటర్లో పెడితే అప్పటి వరకు ఎంత విద్యుత్ వాడారు? ఎంత బ్యాలెన్స్ ఉంది? అనే వివరాలను మీటర్లో ఉండే మానిటర్పై చూపిస్తుంది. కార్డుపై రీఛార్జి చేసిన డబ్బు అయిపోగానే విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలకు రెక్కలు రావడంతో సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ భారం గోరుచుట్టుపై రోకలిపోటులా మారనుంది.

ప్రత్యేక కౌంటర్లు, రీఛార్జి కూపన్లు

డబ్బులు చెల్లించడమే కాకుండా రీఛార్జి కూపన్లను కూడా అందుబాటులో ఉంచనున్నారు. రూ.1000 నుంచి రూ. 20వేల వరకు కూపన్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందిస్తారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్లను అమర్చుతారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బకాయిలు రూ.కోట్ల బకాయిలు నిలిచిపోతున్న విషయం విధితమే. ప్రీ పెయిడ్ మీటర్ల ద్వారా పరిష్కారం లభిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కూపన్లను ప్రభుత్వ కార్యాలయాలు ముందుగానే కొనుగోలు చేయాలి.

భూమి కోసం మరో సామాజిక ఉద్యమం

- 28న కర్నూలులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి
- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి - నంద్యాల

భూమిలేని నిరుపేద దళితులకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, భూమి కోసం మరో సామాజిక ఉద్యమాన్ని నిర్మించాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప పిలుపు నిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టి.నరసింహయ్య భవనంలో కెవిపిఎస్ జిల్లా మొదటి మహాసభ జిల్లా అధ్యక్షులు యేసేపు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు యేసు రత్నం హాజరయ్యారు. నల్లప్ప మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పై బడుతున్న ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో దళితులు వివక్షకు, దాడులకు గురవుతున్నారన్నారు. దీనికి కారణం సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి, విద్య పట్ల చైతన్యం లేకపోవడం వల్ల ఇప్పటికీ అగ్రవర్ణాల చేతిలో అనగతొక్క పడుతున్నారన్నారు. ప్రధానంగా ఆర్థిక వనరు లేకపోవడంతోనే ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాలు సాగుభూమి ఇవ్వాలని, ఐదు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, దళితుల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం నవంబర్ 28, 29న కర్నూల్‌లో కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ రాష్ట్ర మహాసభల సందర్భంగా మొదటి రోజు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, సభకు వేలాదిమంది హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



మహాసభలో పాల్గొన్న నాయకులు

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రంగమ్మ, రామదాసు

జిల్లా మహాసభ అనంతరం కెవిపియస్ నంద్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కె రంగమ్మ, ప్రధాన కార్యదర్శిగా కె రామదాసు, ఉపాధ్యక్షులుగా యేసు రత్నం, కె ఏసేపు, జి హుస్సేనమ్మ, సహాయ కార్యదర్శులుగా భాస్కర్, సంపత్, బాల సుబ్బన్న, నాగన్న తో పాటు మరో 16 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బంగారం, కెవిపిఎస్ నాయకులు బజారు, శ్రీదేవి, కంబయ్య, వెంకటయ్య, తిరిపాల్, భాస్కర్, బజారయ్య, సుంకన్న జాలే గోపాల్, జోజప్పతో పాటు జిల్లా నలుమూలల నుంచి నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఉరేసుకుని..

విఆర్ఒ ఆత్మహత్య

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని సచివాలయం-1 విఆర్ఒగా పని చేస్తున్న శివలింగం సోమవారం ఉదయం 6 గంటలకు సచివాలయంలోని కొక్కానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై బాబు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన విఆర్ఒ శివలింగం మొదట గ్రామ సేవ పని చేస్తూ 2011లో విఆర్ఒగా విధుల్లో చేరారు. శివలింగం విధుల నిమిత్తం బైకుపై ఆత్మకూరు వైపు వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగింది. చికిత్సలో భాగంగా విరిగిన కాలు పనికి రాకపోవడంతో వైద్యులు మోకాలి వద్దకు తీసివేశారు. అప్పటినుండి వికలాంగుడైన శివలింగం కృత్రిమ కాలుతో బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని నివాసం ఉంటూ ఇక్కడే విఆర్ఒగా విధులు నిర్వహిస్తున్నారు. విఆర్ఒ శివలింగంకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శివలింగం ఆపరేషన్ చేసిన కాలు నొప్పి భరించలేక తీవ్రంగా ఇబ్బంది పడే వారని సహచర విఆర్ఒలు తెలిపారు. ఇటీవల కాలు నొప్పి తీవ్రతరం కావడంతో శివలింగం జీవితంపై విరక్తి చెంది సచివాలంయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విఆర్ఒ

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ జిల్లాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతులపై ప్రత్యేక దష్టి సారించి సత్వరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఎలో దరఖాస్తులన్నింటినీ వేగంగా గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు సరైన ఎండార్స్మెంట్ ఇచ్చి క్లోజ్ చేయాలన్నారు. లేని పక్షంలో మళ్లీ మళ్లీ అవే సమస్యలు తిరిగి పునరావృతమై రీఓపెన్ అవుతాయన్నారు. పెండింగ్లో ఉన్న స్పందన అర్జీల పరిష్కారంపై ప్రతిరోజు సమీక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సంబంధిత సమస్యలు శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఘనంగా బాలల దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా చాచా నెహ్రూకు నివాళి
- అలరించిన చిన్నారుల ప్రదర్శనలు, వేషధారణలు



రుద్రవరంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పాఠశాల యజమాన్యం

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా బాలల దినత్సోవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుల్పంచారు. పలు పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

రుద్రవరంలోని శివాలయం వీధిలో ఉన్న చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ జబ్బార్, హెచ్ఎం వర ప్రసాద్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చాగలమర్రి** లోని గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి రామచంద్రుడు, భారతి విద్యా మందిరం హెచ్ఎం ప్రసాద్‌లు నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **నందికొట్కూరు**లోని శ్రీ నవనంది స్కూల్ ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఫైజునిసా బేగం, శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బద్దల శ్రీకాంత్‌లు **(మిగతా 6లో..)**



25 డెస్కులను పాఠశాల కు అందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

పాఠశాలకు 25 డెస్కులు విరాళం

ప్రజాశక్తి - డోన్

పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ తరపున 25 డెస్కులను హెచ్ఎం పద్మావతమ్మకు అందించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు దశరథరామిరెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ మద్దిలేటి స్వామి,ఎంఈఓ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హాజరయ్యి వారి చేతుల మీదుగా హెచ్ఎంకు డెస్కులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సమాజ సేవలో భాగస్వామ్యం అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ మ్యాచింగ్ గ్రాంట్స్ కింద రోటరీ ఇంటర్నేషనల్ వారి సహకారంతో అప్పటి ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ తిరుపతి నాయుడుకు 25 డెస్కులకు ఇప్పించడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు దశరథరామిరెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు ఎం వెంకటసుబ్బారెడ్డ, సి దేవేంద్రప్ప, రోటరీ క్లబ్ సెక్రటరీ మల్లారెడ్డి, సభ్యులు కృష్ణ కిషోర్, జగన్మోహన్, రఫీ, లక్ష్మీ రెడ్డి, నాగరాజు, శంకర్ గౌడ్, బలరాం, జింకల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : ఎమ్మెల్యే

పాములపాడు : ప్రభుత్వ పథకాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం వేంపేట గ్రామంలో ఐకెపి వెలుగు కార్యాలయ వారి సహకారంతో పొదుపు మహిళలకు పెరటి కోళ్ల పెంపకంలో భాగంగా గిరిజా కోళ్లను పొదుపు మహిళలకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎపిఎం అనురాధ మాట్లాడుతూ మండల పరిధిలో 60 మంది పొదుపు మహిళలు కోళ్ల పెంపకానికి ఆసక్తి చూపి ముందుకు రాగా ఒక్కొక్కరికి 11 కోళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిసిలు, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల డిమాండ్స్ డేను పురస్కరించుకొని సోమవారం నంద్యాల పట్టణంలోని అన్ని వార్డులలో అంగన్వాడీ వర్కర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సచివాలయ అడ్మిన్‌లకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సెంటర్లుకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. తూగోజి రాయవరం ప్రాజెక్టులో రాజకీయ వేధింపులతో తొలగించిన అంగన్వాడీలు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి లక్ష్మణ్, కే.మహమ్మద్ గౌస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, అధ్యక్షురాలు నాగరాణి, అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబా రాణి కోరారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బేతంచెర్ల నగర పంచాయతీలోని భుగానపల్లి సచివాలయంలో మహిళా పోలీస్ లక్ష్మీదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి, సరోజమ్మ, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని అన్ని సచివాలయాల వద్ద వినతి పత్రాన్ని అందజేశారు. సిఐటియు నాయకులు మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కుక్కల దాడిలో 5 పొట్టేళ్లు మృతి

జూపాడుబంగ్లా : మండలంలోని తరిగోపుల గ్రామంలో వీధి కుక్కల దాడిలో 5 పొట్టేళ్లు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గొర్రెల యజమానులు గొల్ల శ్రీను, గొల్ల రాము పొట్టేళ్లు పెంచుకుంటున్నారు. రాత్రి వీధి కుక్కలు 10 పొట్టేళ్లపై ముక్కుమ్మడిగా దాడి చేయడంతో ఐదు మృతి చెందాయి. మరో ఐదు తీవ్రంగా గాయపడ్డాయి. దాదాపు లక్షన్నర వరకు నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పేదలకు భూ పంపిణీ చేయాలి

- వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - పాములపాడు

ఆర్థిక సమానత్వానికి నిరుపేదలకు ప్రభుత్వాలు భూములు పంచాలని, కేరళ తరహాలో ఉపాధి కూలీలకు దినసరి వేతనం 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పాములపాడులోని సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. వ్యకాసం సీనియర్ కార్యకర్త రంగయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ షడ్రక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం వలన వ్యవసాయ కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి కూలీల దినసరి వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. పనుల దగ్గర మౌలిక వసతులు కల్పించాలన్నారు. జగనన్న ఇంటి నిర్మాణాలకు ఒక బిల్డింగ్‌కు రూ. 5 లక్షలు పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పట్ల భవిష్యత్‌లో చేయబోయే ఉద్యమాలను జిల్లా, రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభలకు అత్యధిక తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్ఆర్.రమణ, ఎస్.బాలయ్య, ఉపాధ్యక్షులుగా బీరయ్య, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా ఏసేపు, సురేష్‌తో పాటు 13 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సామన్న, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, వ్యకాసం జిల్లా నాయకులు స్వాములు, మండల కార్యదర్శి బాలయ్య, అధ్యక్షులు ఎస్ఆర్ రమణ, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.నాగేశ్వరరావు

ఉపాధి పనుల కల్పనలో విఫలం : వ్యకాసం

పగిడ్యాల : జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించడంలో ఉపాధి సిబ్బంది ఘోరంగా విఫలమయ్యారని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు విమర్శించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వ్యకాసం పగిడ్యాల మండల మహాసభ మండల కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.ఈశ్వరమ్మ జెండాను ఎగురవేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సుభద్రమ్మకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలకృష్ణ, వేణుగోపాల్, వీరన్న, అబ్దుల్ రహిమాన్, నన్నేసాహెబ్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పి.వెంకటేశ్వర్లు



మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : ఎపిఎం

జూపాడుబంగ్లా : స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పంచవర్ష ప్రణాళికలు రుపొందించిందని ఏపీఎం అంబమ్మ తెలిపారు. సోమవారం ఆరుణోదయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు వారి కలలను సాకారం చేసుకోవడానికి ఆర్థికంగా ఎదగడానికి శిక్షణ ఇస్తున్నామన్నారు. వచ్చే ఐదేళ్లలో సభ్యులు ఏయే లక్ష్యాలను సాధించాలనుకుంటున్నారో దిశానిర్దేశం చేస్తూ అందుకు తగిన ప్రణాళికలు రుపొందించుకోవాలన్నారు. పొదుపు సంఘాల సభ్యులకు సామాజిక, ఆర్థిక, విద్య, ఆరోగ్య, జీవనోపాధి, సాంకేతికత అనే ఆరు అంశాల్లో దేనిపై ఆసక్తి ఉందో గుర్తిస్తామన్నారు. అందులో ఒక్కో సంఘం ఒక్కో ఉపాధి అంశం ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఆయా అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. వారికి బ్యాంక్ లీంకేజీ ద్వారా లేదా స్త్రీనిధి ద్వారా నిధులు అందించి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సీసీ ధన్‌సింగ్, వీవోఏ జ్యోతి, గ్రామైక్య సంఘం లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో సెక్యూరిటీపై స్థానికుడు దాడి

శ్రీశైలం : శ్రీశైలం దేవస్థానంలో వికలాంగుల క్యూలైన్ వద్ద సెక్యూరిటీ సిబ్బందిపై స్థానికుడు దాడి చేసిన సంఘటన సోమవారం చేటు చేసుకుంది. వివరాలు.. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండడం వల్ల క్యూలైన్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఈ సందర్భంలో స్థానికుడైన యువకుడు సుమారు 20 మందితో క్యూలైన్‌లో కాకుండా వికలాంగుల లైన్లో వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ సందర్భంలో డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ 20 మందితో వచ్చిన యువకుడిని ఆపాడు. స్థానికుడైన తననే ఆపుతావా అంటూ యువకుడు సెక్యూరిటీపై దాడి చేశాడు. అలాగే అక్కడే ఉన్న మహిళ సెక్యూరిటీని కూడా దుర్భాషలాడాడు. వెంటనే విషయం తెలుసుకున్న దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, ట్రస్ట్ బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి, సభ్యులు అక్కడికి చేరుకున్నారు. విషయాన్ని తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని గాయపడిన సెక్యూరిటీ సిబ్బందిని ఆసుపత్రికి తరలించారు. యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇఒ లవన్న ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఆదేశాలు ఇచ్చారు.

ఘనంగా సొసైటీ వారోత్సవాలు



పగిడ్యాల : పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చైర్మన్ సిరిగిరి రెడ్డి రామచంద్రరెడ్డి, డైరెక్టర్లు దివాన్ సాహెబ్, కమలమ్మలు సొసైటీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామచంద్రరెడ్డి మాట్లాడారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని కోరారు. 300జిఎస్ఎం నాణ్యతతో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు కోనుగోలు చేయాలన్నారు. 30-18 సైజు రూ.2500, 24-24 సైజు రూ.2900 ధరలతో సొసైటీలో ఉన్నాయని తెలిపారు. ఎరువులు, పశువుల దాణా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఖాజమోదీన్, రామకృష్ణ, సాధిక్, గంగాధర శెట్టి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లోపించిన పరిశుభ్రత

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని ఆయా గ్రామాల్లో పరిశుభ్రత లోపించింది. రామిరెడ్డిపల్లి, బొందలదిన్నె, ఆకుమల్ల, ఎగ్గోని, మంగపల్లి గ్రామాలలో వీధులు మురికి నీరుతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. గ్రామాలలో పరిశుభ్రత లోపించడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలపై దాడి చేస్తుండడంతో రోగాల బారిన పడుతున్నారు. పేరుకు సిసి రోడ్లు కానీ మురుగునీరు మాత్రం రోడ్లపైనే ప్రవహిస్తుంది. నడవడానికి ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు: కర్నూలు జిల్లాలో ఈ నెల 16వ తేదీ నుండి మూడు రోజులపాటు జరిగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిడిపి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలను, ప్రజలను చైతన్యపరుస్తూ, వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడంలో ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఘనంగా బాలల దినోత్సవం

(5వ పేజీ తరువాయి..) పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. **కొత్తపల్లి**లోని గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు గ్రంథాలయాధికారి కౌసల్య ఆధ్వర్యంలో జరిగాయి. అలాగే 55వ గ్రంథాలయ వారోత్సవాలు కూడా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడారు. సర్పంచు లక్ష్మీదేవి, హెచ్ఎం సుబ్బారెడ్డి తదిరతులు పాల్గొన్నారు. **బనగానపల్లె**లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ, కోడలు మేధాశ్రీ రెడ్డిలు కేక్ కట్ చేశారు. బాలికలకు దాదాపు రూ.1,50,000 విలువ చేసే ఆట వస్తువులను బహుమతిగా అందజేశారు. హెచ్ఎం పద్మావతి, పిఇటి లక్ష్మీ సరస్వతి, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు. **నంద్యాల**లోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావల్లి రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా** మండలం పారుమంచాల మండల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు జవహర్ లాల్ నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, సరోజినీ నాయుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, దుర్గాబాయిదేశ్‌ముఖ్ ల వేషధారణలతో అందరినీ అలరించి ఆకట్టుకున్నారు. పూర్వ విద్యార్థి సుద్దుల తిరుపతయ్య పిల్లలకు రూ.10 వేలు విలువ చేసే ఆట వస్తువులను స్కూలుకు అందజేశారు. **పాములపాడు** :శ్రీ వివేకానంద విద్యా విహార పాఠశాలలో ప్రిన్సిపల్ ఆర్ఎస్ఆర్ దేవిక, ఉపాధ్యాయులు అన్వర్ భాష, జ్యోతి, సురేంద్ర, అప్సర్ అలి, బాలకృష్ణమ్మ, జయలక్ష్మి, సిరివెన్నెల పద్మ రాణి, మను శ్రీ, హరిత తదితరులు నెహ్రూ చిత్రపటానికి నివాళ్లులర్పించారు. **గోస్పాడు**లోని గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి వజ్రాలు భవాని ఆధ్వర్యంలో అబ్దుల్ కరీం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఎంపీడీవో సుగుణ శ్రీ, ఎఒఇఒ నాగేంద్ర పాల్గొన్నారు. **ఆత్మకూర్**లోని నారాయణ విద్యా విహార్ హైస్కూల్లో నెహ్రూ చిత్రపటానికి కరస్పాండెంట్ శ్రీ గంజి రాజశేఖర్ నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర రావు మెమెంటోలు అందజేశారు. **నందికొట్కూరు**లోని మిడ్తూర్ రోడ్డు రహదారిలో ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న గ్రంథాలయంలో వారోత్సవాలను సోమవారం ఎస్సై వెంకటరమణ ప్రారంభించారు. **నంద్యాల**లోని బాల అకాడమీ పాఠశాలలో కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అలంకరించారు. శాంతి కపోతాలను ఎగుర వేశారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ హరిచందన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్యాపిలి** మండలంలోని అన్ని పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. **అవుకు**లోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. **డోన్**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేటలో హెచ్ఎం పద్మావతమ్మ అధ్యక్షతన నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మద్దిలేటి స్వామి,అధ్యక్షుడు దశరథరామిరెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు జింకల క్రిష్ణ హాజరయ్యారు. **మిడుతూరు :** మిడుతూరులోని గ్రంథాలయం వారోత్సవాలను ఎంపీడీవో నాగశేషాచల రెడ్డి, ఏవో దశరథరామయ్య ప్రారంభించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారిణి పరిమళ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో ఇంచార్జి గ్రంథాలయాధికారి రామదాసు అధ్యక్షతన రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ కర్ర గిరిజ, రాష్ట్ర వైసిపి నాయకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి తిమ్మారెడ్డిలు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇరిగేషన్ చైర్మన్ కర్ర గిరిజను విద్యార్థినులతో సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **సిరివెళ్ల :** నేటి బాలలే రేపటి పౌరులు అని గ్రంథాలయ అధికారి సారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్టేట్ మైనార్టీ సెల్ కార్యదర్శి శంకుల్ హక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరిగెల హుస్సేన్ బాషా, పసుపులేటి లక్ష్మీ నరసింహుడు, శ్రీనివాసులు యాదవ్, ఆర్ఎంపి వల్లి ,సూరు భాష, దస్తగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గ్రంథాలయంలో ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. **పాణ్యం :** మండలం లోని అన్ని పాఠశాలల్లో నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు వాసు దేవరెడ్డి, విజయకుమార్ రెడ్డి, సురేష్, నారాయణ పాల్గొన్నారు. **పగిడ్యాల**లోని మోడల్ స్కూల్లో జెడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంఇఒ సుభాన్, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పించారు. గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిని కె.మద్దమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు నివాళులర్పించారు.

ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో

డోన్ : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు తెలుగు విజయ్ కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు ఆశోక్, అమృత, ఇర్ఫాన్, సరస్వతి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




పగిడ్యాలలో నివాళులర్పిస్తున్న జెడ్పిటిసి


రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ కర్ర గిరిజను సన్మానిస్తున్న విద్యార్థినులు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని సతీమణి జయమ్మ, కోడలు మేధా శ్రీ


నంద్యాలలోని గురురాజా పాఠశాలలో...


ఆళ్లగడ్డలో కాంగ్రెస్ నాయకులు నివాళి


నంద్యాలలోని బాల అకాడమి పాఠశాలలో...

శ్రీశైలంలో లక్ష దీపోత్సవం - పుష్కరిణి హారతి

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం పౌర్ణమి మూడవ సోమవారం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. లక్ష దీపోత్సవాన్ని, దేవస్థానం పుష్కరిణి వద్ద వివిధ రకాల విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్లను పల్లకిలో పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. అనంతరం హారతి కార్యక్రమాలు నిర్వహించారు. **కొత్తపల్లి :** మండలంలోని సప్త నదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వరాలయం, కొలనుభారతి ఆలయంలో మహిళలు కుటుంబాల సమేతంగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘు రామ శర్మ ఆధ్వర్యంలో పలు విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు కాశిరెడ్డి నాయన ఎర్రమఠం కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **బండి ఆత్మకూరు :** నల్లమల్ల అభయారణ్యంలో వెలిసిన గంగ ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయానికి మూడవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తజనం పోటెత్తారు. భారీగా క్యూలైన్లో నిలిచి స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక దీపాలు వెలిగించి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ అన్యం విశ్వనాథరెడ్డి, ఆలయ అధికారి మోహన్ బాబు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తుల రాకపోకల కోసం ట్రాఫిక్ నిబంధనలు ఏర్పాటు చేసి ఎస్ఐ బాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు కాశిరెడ్డి నాయన సత్రంలో ఆర్యవైశ్య సత్రంలో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

ఓంకార సిద్దేశ్వర స్వామి వారిని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు చైర్మన్ విశ్వనాథరెడ్డి, ఆలయ అధికారి మోహన్ ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలతో పూజలు చేయించారు. టిడిపి నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు పాల సుబ్బారెడ్డి, కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మల్లీశ్వరి రెడ్డి, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్ ఖాన్, జాకీర్ హుస్సేన్, బుగ్గ రాముడు, పెట్రోల్ బంకు కృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు


శ్రీశైలంలో..

ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో అహోబిల మఠం జిపిఎ సంపత్ తదితరులు పాల్గొన్నారు. శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి హాజరై అభిషేకాన్ని తిలకించారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, సిఐ రాజశేఖర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ నరసింహులు తదితరులు ఉన్నారు. **మహానంది :** మహానంది పుణ్యక్షేత్రంకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మ వార్ల దర్శించుకున్నారు.

స్వామివారి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే :

మహానందీశ్వర స్వామివారిని శ్రీశైల మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన ఆయనకు ఏఈఓ మధు, అర్చకులు స్వాగతం పలికారు. ఆయన వెంట నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, నియోజకవర్గ సమన్వకర్త రామలింగా రెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు,తెలుగు యువత నంద్యాల జిల్లా కార్యదర్శి క్రాంతికుమార్, ఆర్ఎస్.గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, నాగరాజు ఉన్నారు.

ప్రగతి పథంలో రైతు సేవ సహకార సంఘం

శిరివెళ్ల : మండలంలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో ఉన్న రైతు సేవ సహకార సంఘం బ్యాంక్ ప్రగతి పథంలో దూసుకుపోతున్నట్లు సొసైటీ చైర్మన్ మేరిగ చిన్న నాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సహకార సంఘం బ్యాంక్ ఆవరణలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు మండ్ల నాగేష్, యపరాల రామయ్య అధ్యక్షతన 69వ సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండా ఎగురవేసి ప్రసంగించారు. రైతు సేవ సహకార సంఘంలో సభ్యుల డిపాజిట్లు రూ.12 కోట్లు, అన్ని రకాల రుణాలు రూ.14.5 కోట్లు ఇప్పటివరకు సభ్యులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి సహకారంతో బ్యాంకు ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచి సుభాన్ అలీ, ఉప సర్పంచి సత్తార్ ప్రతాపరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు గాజా కృష్ణారెడ్డి, వైసిపి యువ నాయకుడు పూల రామయ్య, దేవాలయ చైర్మన్ జయ నాగిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కోటిరెడ్డి, సిరిగిరి రామిరెడ్డి (అడ్వకేట్), బలిజ సంఘం అధ్యక్షులు ఎదుర్లా నాగేశ్వరరావు, గుండం తిరుపతిరెడ్డి, మేరువ పెద్ద నాగిరెడ్డి, పెద్ద లాల్, సలాం, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

డోన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

డోన్ : ఆర్థిక మంత్రి బుగ్గన సహకారంతో డోన్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని నంద్యాల రైల్వే గేట్ నుంచి బేతంచర్ల రోడ్డు సర్కిల్ వరకు కోటి రూపాయలతో నిర్మిస్తున్న 1.8 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలను తొలగించేందుకు మంత్రి బుగ్గన రోడ్లకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించారన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులన్నింటినీ డబుల్ లైన్‌గా మార్చడం జరిగిందన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస విద్యానికేతన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

డోన్ : బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస విద్యానికేతన్ స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ అథారిటీ చైర్మన్ తంగమని హాజరై పలు విషయాలపై మాట్లాడారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్ నరసింహుడు, శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ కే నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ కె ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి, గడప గడపకు ప్రభుత్వ పథకాలు అందాయని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం మండలంలోని వేంపెంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నుండి పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ షానవాజ్, ఎంపీడీవో నాగ శివ లీల, ఆయా శాఖల అధికారులు, సర్పంచి మాణిక్యమ్మ, ఎంపిటిసి నాగ లక్ష్మమ్మ, వడ్డెర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, వైసిపి మండల నాయకులు రామలింగేశ్వర రెడ్డి, నాయకులు చౌడయ్య, రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, బాలేశ్వర్ రెడ్డి, రాజన్న, స్వామి దాసు, సామేలు, దానమయ్య, భాస్కర్, జబ్బారు, తిరుపతయ్య, సర్పంచులు వరప్రసాద్, మౌలాలి, కార్యకర్తలు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** మండలంలోని గంగవరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం, నాయకులు స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎమ్మార్వో షేక్ మొహిద్దీన్, ఈఓపిఆర్డి సాల్మన్ రాజ్, వైసీపీ నేతలు ఇందూరి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాయక్ నజీర్, గంగవరం నేత చెన్నారెడ్డి గారి విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని రామకృష్ణాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 20 లక్షల రూపాయలతో వేసిన సీసీ రోడ్డు, 9 లక్షల రూపాయలతో 11 కేవీ విద్యుత్ లైన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వాలంటీర్‌కు ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే రూ.10 వేలు ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రాం మోహన్ రెడ్డి, రామకృష్ణాపురం సర్పంచి కె.లక్ష్మీదేవి, వైసిపి నాయకులు నాగేంద్ర, రవి, ప్రసాద్, గోపాల్ రెడ్డి, కేశవ రావు, చంద్ర, పెద్ద గోవిందు, బాలు, బలరాముడు, బాలకృష్ణ, బాలరాజు, బాల మద్దయ్య,బాల నరసింహుడు, రామానాయుడు, మహేంద్ర, మనోహర్, సంపంగి మధు, జగదీష్, మధు.బి, తిమ్మయ్య, షేక్షావలి, మధు శేఖర్, వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శివ, ఎంఇఒ స్వరూప, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు నగర్‌లో 56 వ రోజు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ, అర్హులైన వారికి బుక్ లెట్‌లను అందించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా, మున్సిపల్ కమిషనర్ రవీంద్రారెడ్డి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వార్డు నాయకులు రఫీ, గన్ని కరీం, హుస్సేన్ సా, అబిబుల్లా, ఇమామ్, గన్ని షేక్షావలి, ఇలియాజ్, రజాక్ మియా ఈర్షద్ తదితరులు పాల్గొన్నారు.


వేంపెంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


మంత్రి దంపతులకు స్వాగతం పలుకుతున్న ఇఒ తదితరులు

శ్రీశైలంలో మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు

శ్రీశైలం : కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. మంత్రి రాకను పురస్కరించుకుని ఇఒ లవన్న, ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దంపతులు స్వామి అమ్మవార్లను, సాక్షి గణపతి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శ్రీశైలంలో ట్రాఫిక్ సమస్యకు పోలీసు సిబ్బంది సమన్వయ లోపమే కారణమని అన్నారు. దేవదాయ శాఖ ఉద్యోగులు కోర్టుల్లో వేసిన కేసులను ఉపసంహరించుకుంటే డిపిసి ఏర్పాటు చేసి పదోన్నతులు ఇస్తామన్నారు. దేవదాయ శాఖలో ఉద్యోగులకు 62 సంవత్సరాల వయపరిమితి పెంపుపై పరిశీలిస్తున్నామని తెలిపారు. శ్రీశైలంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారానికి శిఖరేశ్వరం నుంచి ఆయా బీట్ల వారిగా పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. శ్రీశైలంలో నూతన క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

డోన్ : బాలల దినోత్సవం సందర్భంగా ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఖోఖో, కబడ్డీ, లాంగ్ జంప్, హైజంప్ ఆటల పోటీలు నిర్వహించి జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఎ శాంతి మాట్లాడుతూ విద్యార్థినిలకు బహుమతులు అందించడానికి ఆర్థిక సహకారం అందించిన వసంత, గంగిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 2019 నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు గ్రహీత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా దారివేముల విన్నకుమారి అందుకున్నారని, అందులో భాగంగా ఆమెను ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్నర్ ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శైలజ, రాజకుమారి, శారద, షాలిని, అనంతలక్ష్మి, మద్దమ్మ, సుస్మిత, రాజేశ్వరి, పద్మ, మంజుల, అనురాధ, విమలమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీరత్ క్విజ్ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్థానిక జగత్ జనని నగర్‌లోని నేషనల్ స్కూల్ స్కూల్‌లో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు ఎంఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా బహుమతులు సోమవారం ప్రదానం చేశారు. మొదటి బహుమతి విజేతకు రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, రేపటి తరాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు సలాం, వైసీపీ నాయకులు నవభారత్ ఉషేన్, జమాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు జమాన్ , ఖాన్, దేశం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

బాలల దినోత్సవం పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్పందన అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. డిఆర్ఒ మల్లికార్జునుడు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

పాణ్యం : పాణ్యం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బారాయుడు స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి నోటిపికేషన్ జారీ అయినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి రామకృష్ణ సోమవారం తెలిపారు. ఆసక్తి గలవారు దేవదాయ ఉపకమిషనర్ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

ఆత్మకూరు : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ మారూఫ్ ఆసియా, కమిషనర్ పి.శ్రీనివాసరావుకు 21వ వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ అధ్వర్యంలో అర్బన్ కాలనీ పేదలు దరఖాస్తులు సమర్పించారు. చైర్మన్ స్పందిస్తూ విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రంగ స్వామి, నాయకులు బి. శంకర్ , పోస్టల్ రాముడు, మహిళలు పాల్గొన్నారు.

వ్యక్తిగత సెలవుల్లోకి జెసి

నంద్యాల : నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య సోమవారం నుండి వ్యక్తిగత సెలవుల్లో వెళ్లారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నంద్యాల కలెక్టరేట్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ది పొందిన 6 మంది లబ్ధిదారులకు రూ.3,35,000 చెక్కులను నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి సోమవారం నూనెపల్లెలోని కార్యాలయంలో పంపిణీ చేశారు.

విద్యార్థికి రోటరీ క్లబ్ ఆర్థికసాయం

ఆళ్లగడ్డ : స్థానిక ఐడిఎస్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న నిర్జయి సంజీవరెడ్డి జాతీయస్థాయి జంప్ రోప్ పోటీలలో గెలుపొంది బ్యాంకాక్ లో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొననున్నాడు. సోమవారం రోటరీ క్లబ్ అధ్యక్షులు దేవి శెట్టి హరీష్ బాబు విద్యార్థి నిర్జయి సంజీవరెడ్డికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతర్జాతీయ పోటీలలో గెలుపొంది మన దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఏర్పాట్లు

ఆత్మకూర్ : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలను, కంప చెట్లను కౌన్సిలర్ విజయ్ చౌదరి ఆధ్వర్యంలో సోమవారం తొలగించి మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆర్థిక సహకారాలతో నిర్వహించడంతోపాటు రాష్ట్రంలో ఉన్న ప్రతి క్రీడాకారుడు క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, సీనియర్ క్రీడాకారుడు, కౌన్సిలర్ సుల్తాన్, వైసిపి నాయకులు నాగరాజు, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు ఎఎండి రఫీ, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నంద్యాల : రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల నూతన అధ్యక్ష, కార్యదర్శులను సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ దండే దస్తగిరి, కార్యదర్శిగా నూకల సురేంద్రలను ప్రస్తుత రోటరీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి డాక్టర్ బి.అనిల్ కుమార్, ఎన్‌సి మోహన్ రెడ్డి, పిడిజి కల్లూరి రామలింగారెడ్డి, పిడిజి కందుకూరు శ్రీరామ్ మూర్తి సారథ్యంలో ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో టిడిపి సభ్యత్వ నమోదు

చాగలమర్రి : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు చాగలమర్రి పట్టణంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, హనీఫ్, అబ్దుల్లా, చిన్న నరసింహారెడ్డి,భాస్కర్ రెడ్డి,టైలర్ ఖాదర్, చోటు, టైలర్ బాషా, ఖాద్రి, కామిశెట్టి రమేష్, లక్ష్మీనారాయణ గౌడ్, శంకర్ సుబ్బారావు, జోసప్, బషీర్, ఓబులేసు, రమణ, ఉల్లి నాగార్జున విజయ్ గంగన్న, కింగ్ హుస్సేన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నందికొట్కూరు : ఈ నెల 17, 18వ తేదీల్లో జరిగే ఎపి సిఎం ప్రైజ్ మనీ టోర్నీని విజయవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఎంపిపి మురళి కృష్ణా రెడ్డిలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జగనన్న క్రీడా సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంపిడిఒ శోభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడారు.

లంపీ స్కిన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రుద్రవరం

లంపీ స్కిన్ (ముద్ద చర్మ వ్యాధి) పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్య అధికారి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి అంత ఉధృతంగా లేదని, అయితే అక్కడక్కడ లక్షణాలు కనబడుతున్నాయని చెప్పారు. రైతులు, పశు పోషకులు అప్రమత్తంగా ఉండి లక్షణాలు కనపడిన వెంటనే పశు వైద్యశాలకు తీసుకొచ్చి చికిత్స చేయించుకోవాలని సూచించారు.